క్లుప్తంగా

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



రక్తదాన శిబిరంలో పాల్గొన్న నిర్వాహకులు, దాతలు

పెందుర్తి:పెందుర్తిలోని సాయి హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి చక్కటి స్పందన లభించింది. మొత్తం 50 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకుడు దాడి శ్రీను, ప్రతినిధులు సిరిమల్ల గణేష్, పెంటకోట భాను, వినయ్, తేజ, నారాయణ, గోపి, బయ్యవరపు సురేష్, సునీత, లక్కి తదితరులు పాల్గొన్నారు.

సింహగిరిపై ఆర్జిత సేవలు పునరుద్ధరణ



గరుడసేవ నిర్వహిస్తున్న అర్చకుడు

సింహాచలం: సింహగిరిపై వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ఆదివారం నుంచి ఆర్జిత సేవలు పునరుద్ధరించారు. స్వామివారి వార్షిక కల్యాణోత్సవాలను పురస్కరించుకుని గతనెల 18 నుంచి ఈనెల 4 వతేదీ వరకు ఆర్జిత సేవలన్నీ రద్దుచేసిన విషయం తెలిసిందే. తిరిగి ఆదివారం నుంచి ఆర్జిత సేవలు ప్రారంభించారు.

వైభవంగా గరుడసేవ

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం గరుడసేవ వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని వెండి గరుడవాహనంపై స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని అధిష్టంపజేశారు.అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. భక్తులను గరుడవాహనం చుట్టూ ప్రదక్షిణ చేయించారు.

- శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం సహస్రనామార్చన శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేశారు. వెయ్యి నామాలతో స్వామికి అర్చన చేశారు. భక్తులకు తులసి ప్రసాదం అందజేశారు.

దెబ్బతిన్న పైప్‌లైన్



అమృతపురంలో పైప్‌లైన్ దెబ్బతినడంతో వృథాగా పోతున్న తాగునీరు

సబ్బవరం: మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ నుంచి సబ్బవరం సంపునకు వెళ్లే సీపీడబ్ల్యూఎస్ మెయిన్ పైపులైన్ అమృతపురం వద్ద ఆదివారం మధ్యాహ్నం దెబ్బతింది. ప్రాజెక్టు పరిధిలోని మండలంలోని సుమారు 36 గ్రామాలకు వెళ్లే తాగునీటి సరఫరా నిలిచిపోయింది.అమృతపురంలో రైతు తమ పొలంలో ప్రొక్లెయిన్ సాయంతో గెత్తం ఎత్తుతుండగా రోడ్డును ఆనుకుని ఉన్న పైప్ దెబ్బతింది.దీంతో పెద్ద ఎత్తున నీరు వృథాగా పోవడంతో స్థానికులు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సమాచారం అందించారు. సిబ్బంది దెబ్బతిన్న పైపులైన్‌ను పరిశీలించారు. వృథాగా పోతున్న నీరును నియంత్రించేందుకు మోటార్లు ఆపేసి నీటి సరఫరా నిలిపివేశారు.యధావిధిగా నీటి సరఫరాను సోమవారం ఉదయం పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని మృత దేహం

పరవాడ: గొర్లివానిపాలెం గ్రామ సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్న క్రమంలో అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం అనకాపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించగా అక్కడ మృతి చెందినట్లు సీఐ ఎస్.బాల సూర్యారావు చెప్పారు. వివరాలు.. గొర్లివానిపాలెం వద్ద రోడ్డు పక్కన ఓ వ్యక్తి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు అతన్ని చికిత్స నిమిత్తం అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ మృతి చెందాడని చెప్పారు. మృతుడి వివరాలు తెలియరాలేదన్నారు. మృత దేహాన్ని గుర్తించిన వారు 9440796038 నంబర్‌లో సంప్రదించాలని సీఐ బాలసూర్యారావు కోరారు.

అందంగా ఆస్పత్రులు

డెవలప్‌మెంట్ వాచ్



గొటివాడ ఆరోగ్య కేంద్రం



అమృతపురంలోని వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్

అన్ని రకాల వైద్య సేవలను ప్రజల చెంతకే అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విలేజ్ హెల్త్ క్లినిక్‌లను తీసుకు వచ్చింది. ప్రతి సచివాలయం స్థాయిలో విలేజ్ హెల్త్ క్లినిన్‌ను అందంగా నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. మండలంలోని సబ్బవరం,గుల్లేపల్లి పీహెచ్‌సీల పరిధిలో మినహా మిగిలిన సచివాలయాల పరిధిలో ఒక్కో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను రూ.21.80 లక్షలతో నిర్మించారు. ఇప్పటికే పలు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చి వైద్య సేవలు అందిస్తున్నాయి. పలు పరీక్షలతో పాటు అవసరమైన మందులు అందిస్తున్నారు. దీంతో ప్రజలు తమ వైద్యానికి భరోసా లభించిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. డబ్బుతో పాటు సమయం ఆదా అవుతుందని చెబుతున్నారు.

\- సబ్బవరం



వినియోగంలోకి వచ్చిన అంతకాపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్



అందుబాటులోకి వచ్చిన వంగలి వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్

ఫ్యాన్ గుర్తుపై ఓటేయండి



రాజయ్యపేటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్ సోదరుడు అజయ్‌రాజ్

పెందుర్తి: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు మద్దతుగా మండలంలోని రాజయ్యపేటలో ఆదివారం రాత్రి అదీప్‌రాజ్ సోదరుడు అజయ్‌రాజ్ విస్తృత ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా అదీప్‌రాజ్, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు.సీనియర్ నాయకులు ఉప్పిలి కనకరాజు, బంధం రాంబాబు, ముదపాక శివ, సీతారాం పాత్రుడు, సాయిరాం పాత్రుడు, దిలీప్‌కుమార్, సర్పంచ్ ములంపాక పార్వతి పాల్గొన్నారు.

నేడు సబ్బవరంలో ఎమ్మెల్యే రోడ్ షో

సబ్బవరం: ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పెందుర్తి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ సబ్బవరం మేజర్ పంచాయతీలో సోమవారం సాయంత్రం రోడ్ షో,బహిరంగ సభ నిర్వహించనున్నారు.సాయంత్రం 5 గంటలకు చిన్నయ్యపాలెం,ఆదిరెడ్డిపాలెం,పెదనాయుడుపాలెం,జోడుగుళ్ల మీదగా సాయినగర్ వరకూ రోడ్ షో నిర్వహించి సాయినగర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బండారు ఇలాకాలో అదీప్‌రాజ్‌కు బ్రహ్మరథం

- పరవాడ, వెన్నెలపాలెంలో ఉత్సాహంగా సాగిన వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం



పరవాడలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్‌రాజ్



అదీప్‌రాజ్‌పై పూలవర్షం కురిపిస్తున్న మహిళలు

పరవాడ: మాజీ మంత్రి, మాడుగుల టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణ మూర్తి ఇలాకాలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మండలంలోని పరవాడ, వెన్నెలపాలెం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. మహిళలు అదీప్‌రాజ్‌పై పూల వర్షం కురిపించారు. హారతులిచ్చి వైఎస్సార్‌సీపీకి అండగా ఉంటామని నినదించారు. తమ గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు పరవాడ ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పి.ఎస్.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.రామునాయుడు, వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నల అప్పారావు, ఎంపీటీసీ వెన్నల అరుణకుమారి, ఉప సర్పంచ్ వెన్నల సన్యాసిరావు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ మరోసారి గెలిపిస్తే గర్వపడేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని ఒంటరిగా ఎదుర్కొనే దమ్ము చంద్రబాబుకు లేక పొత్తులు పెట్టుకొని ఎన్నికల బరిలో నిలిచారన్నారు. 2014లో చంద్రబాబు ప్రజలకిచ్చిన 600 హామీల్లో ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. రాజకీయాలు, కులమతాలకు అతీతంగా సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేదలకు భరోసాగా నిలిచారని చెప్పారు. యువతకు ఉపాధి కల్పించేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని చెప్పారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడులను గెలిపించాలని అదీప్‌రాజ్ కోరారు. నాయకులు బండారు రామారావు, పోతల అప్పలనాయుడు, పైల వెంకటరావు, వరలక్ష్మి, పైల అప్పలనాయుడు, పైల సత్యనారాయణ, ఎం.ఎం.నాయుడు, పైల రేగారావు తదితరులు పాల్గొన్నారు.



సభకు హాజరైన ప్రజలు

వైఎస్సార్‌సీపీలోకి జనసేన కార్యకర్తలు



వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన కార్యకర్తలతో ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పరవాడ: జీవీఎంసీ 85 వార్డు మంత్రిపాలెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పచ్చిగోరు వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 35 మంది జనసేన కార్యకర్తలకు పెందుర్తి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయం

- పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్‌రాజ్

పెదగంట్యాడ: ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయమని పెందుర్తి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. 77వ వార్డు అప్పికొండ, మురుభాయ్, నమ్మిదొడ్డి జంక్షన్, పాలవలస, దేవాడ, పిట్టవానిపాలెం, చినపాలెం, పెదపాలెం, ఇస్లాంపేట తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి ఆధ్వర్యంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, బట్టు పైడిరాజు, మద్ది శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.



77వ వార్డులో అదీప్‌రాజ్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

వాడవాడలా ఎన్నికల ప్రచారం



93వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న దాసరి అన్నపూర్ణ



98వవార్డులో ప్రచారం నిర్వహిస్తున్న వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు



శ్రీనివాసనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి వద్దాది ఉదయ్‌కుమార్

సింహాచలం/సబ్బవరం: ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. అభ్యర్థులతో పాటు మద్దతుదారులు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

- 93వ వార్డులోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి దాసరి అన్నపూర్ణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అన్నంరెడ్డి అమృత్‌రాజ్, దాసరి సత్తిబాబు పాల్గొన్నారు.
- 98వ వార్డు పరిధి ఏఎంజీలో కాలనీలో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భీమిలి అసెంబ్లీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో పాటు విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.
- 93వవార్డు శ్రీనివాసనగర్‌లో పెందుర్తి అసెంబ్లీ ఇండిపెండెంట్ అభ్యర్థి వద్దాది ఉదయ్‌కుటీవీ రిమోట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.
- మొగలిపురంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గండి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు యడ్ల నాయుడు తదితరులు పాల్గొన్నారు.



పెదనాయుడుపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న మండల లక్ష్మణ, నాగభూషణం

- పెదనాయుడుపాలెంలో సబ్బవరం ఉప సర్పంచ్ మండల లక్ష్మణ, నాయకులు సబ్బవరపు నాగభూషణం,సబ్బవరపు సత్యనారాయణ,గొర్లి శ్రీను,గొర్లి రమణ,సబ్బవరపు శివ, బోకం రామకృష్ణ ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు.
- అసకపల్లిలో పీఏసీఎస్ అధ్యక్షుడు కాపుశెట్టి శేషుబాబు ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్ కాపుశెట్టి నీలమణి,ఉప సర్పంచ్ కరణం సురేష్ బాబు,వార్డు మెంబర్ కర్రి వరలక్ష్మి ఇంటింటి ప్రచారం చేశారు.



అసకపల్లిలో ప్రచారం చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు కాపుశెట్టి శేషుబాబు, నీలమణి,



మొగలిపురంలో ప్రచార చేస్తున్న నాయకులు గండి రవికుమార్, యడ్ల నాయుడు

22 మద్యం సీసాల స్వాధీనం

పరవాడ: అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తున్న తాడి కాలనీకి చెందిన ముమ్మిన నాగప్పారావు, పరవాడ జేఎన్ యూఆర్ఎం కాలనీకి చెందిన పాలేటి నవీన్‌ను అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ మల్లేశ్వరరావు చెప్పారు. నాగప్పారావు నుంచి 10 మద్యం సీసాలు, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ చెందిన నవీన్ నుంచి 12 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

ప్రైవేటీకరణతో దేశానికి ముప్పు



దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: దేశ ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వరంగ సంస్థలే ఆధారమని, అటువంటి సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ పతనమవుతుందని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు తెలిపారు. ప్రైవేటీకరణతో దేశానికి ముప్పు పొంచి ఉందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 1179వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని, నిర్వాసితులను, నిరుద్యోగులను నడిరోడ్డుపై పడేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఉద్యమాల ద్వారా అడ్డుకుంటామన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.